# కర్నూలు | నంద్యాల వార్త

18 నవంబర్ , 2024 సోమవారం పేజీలు 4


## శ్రీశైల మల్లన్న క్షేత్రం భక్తులతో.. కిటకిటా



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్17,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిరి ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం కార్తికమాసం కావడంతో ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. దసర మహోత్స వాలు శ్రీగిరిలో జరుగుతున ్న క్రమంలో వరుసగ సెలవులు రావడంతో భక్తుల రద్ది మరింత పెరిగింది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భకు ్తలు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేసారు.

---

### నారా రామమూర్తి నాయుడు..
## మృతి భాదాకరం

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు, నవంబరు 17, ప్రభాతవార్త**

టిడిపి నాయకులు నారా రామమూర్తి మృతి భాదాకరమని ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో వీరభద్రగౌడ్, నాయకులు నారా రామమూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నారా రామమూర్తి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయిందని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చేకూరాలని అలాగే నారా రామమూర్తి నాయుడు ఆత్మకి శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్రిష్టప్ప చౌదరి, నరసప్ప, కొమ్ము రామాంజి, నారాయణ, శివశంకర్, రాము, మసాల జగన్, అంజి, అరికెర ఈరన్న, వన్నూరువలి, గోపి, రాందాస్, కురవల్లి మాజీ సర్పంచ్ తిక్కన్న, డీలర్ ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.





---

## మినుము పంట సాగు.. తెగుళ్లతో రైతులు కుదేళ్లు...!

- రబిసాగులో రైతన్నలకు కన్నీటి కష్టాలు
- పంటలు కాపాడుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా.. విఫలం
- అధికారులు సూచించిన ఎరువులు ఫర్టిలైజర్ మందులు పిచికారిచేసినా.. ఫలించని పంట
- పూత పిందెతో పురుగుపట్టిన వైనం
- పల్లాకు, బింగి, బూడిద తెగుళ్ల నివారణపై శూన్యం



**రభిసాగులో రైతన్న మినుము పంటలకు తెగుళ్ల భయం పట్టుకుంది. రైతులు సాగు చేసిన మినుము పంట ఆశించినంత దిగుబడి రాదు అనే దిగులుతో నిరాశగా పొలం దగ్గర రైతుల కన్నీటి కష్టాలు మిగులుతున్నాయని చెప్పవచ్చు. ఎండ అనక వానక అనక రాత్రిపవలు భూమినే నమ్ముకొన్ని రైతులు పండించే పంటలకు వివిద రకాల పురుగుల ఘాట్ మరోవైపు మూడు రకాల తెగుళ్ల నివారణ అధికం కావడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వ్యవసాయశాఖలో ఎంత మంది శాస్త్రవేత్తలు ఉన్న రైతులకు సరైన మోతాదులో ఎరువులు ఫర్టిలైజర్స్ మందులు పిచికారి చేసిన తెగుళ్లను నివారించలేక పోతున్నారు.**



**ఆత్మకూరు, నవంబర్17, ప్రభాతవార్త:** ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు మండలంలో కురుకుంద, నల్లకాల్వ, ఆత్మకూరు, ఇందిరేశ్వరం, శ్రీపతారావుపేట పలు ప్రాంతాలలో రైతులు సాగు చేసిన మినుము పంటకు బూడిద తెగుళ్లు, పల్లాకు తెగుళ్ల సోకి పూత పిందె రాళిపోవడంతో రైతు దిగులుగా ఉంటున్నారు. రైతులకు మినుము పంటలో సాగు చేసిన పంటను కాపాడుకునేందుకు వ్యవసాయ కార్యాలయానికి పరుగులు తీసి ఏ మందు ఎరువులు వాడితే మా పంట గిట్టుబాటు వస్తుందనే విషయం తెలుసుకునేందుకు ఎరువులు దుఖాణాల దగ్గర, వ్యవసాయ కార్యాలయాల దగ్గరకు వెళ్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతు భరోసా కేంద్రాలు ఉన్నప్పటికి వ్యవసాయశాఖ విస్తీర్ణ అధికారులు ఉన్నప్పటికి గ్రామాలలో రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారో లేదో తెలియదు. అయితే రైతులు ఏకంగా మినుము పంట తీసుకోని ఎరువులు, మందులు పిచికారి తెలియక ఎరువుల దుఖాణాల ముందు రైతన్నలు వెళ్తున్నారు. మినుము పంట సాగులో రైతులకు అధిక దిగుబడులు రావంటూ దీమ వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఖరిఫ్ సిజన్‌లో మొక్కజోన్న పంట దిగుబడిరాకపోవడంతో పకృతి వైపల్యాలతో అధిక వర్షాలు పడి పంటలు అన్ని నీట మునిగాయి. రభిసాగులో రైతన్నలకు తెగుళ్ల నివారణతో కుదేళ్లు అవుతున్న విషయం వ్యవసాయశాఖ అధికారులు గమనిస్తున్నారో లేదు తెలియదు. ఇప్పటికైన రైతన్నల కష్టాన్ని గుర్తించి మినుము పంట సాగుకు పట్టిన తెగుళ్లను నావరించే విదంగా రైతు భరోసా కేంద్రాల విస్తిర్ణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రైతన్నలు వివరించారు.

**ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి విష్ణువర్దన్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా...**

వ్యవసాయశాక ఆధ్వర్యంలో రభిసాగులో ముందస్తుగా మినుము పంట...

● వివరాలు 2లో

---

## మహానందీశ్వరుని దర్శించుకున్న.. డిఐజి



**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**

కర్నూలురేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ శ్రీకామేశ్వరి సమేత ఈశ్వరున్ని దర్శించుకున్నారు. అదివారము ఉదయం కర్నూలు జేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుటుంబ సమేతగా మహానందికి చేరుకున్నారు. ఈయన నంద్యాలకు చేరుకొగనే యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరము అయన మహానందికి చేరుకుని అక్కడి శ్రీకామేశ్వరీ సమేత మహానంధీశ్వరుడి దర్శించకున్నారు. ఈయనకు అలయ సాంప్రదాయం ప్రకకారము పూర్ణకుంబిషేకముతో అలయంలోకి తీసుకుని వెల్లి పూజలు చేయించారు. అనంతరము ఈఓ మహానందీశ్వరుని పటాన్ని డిఐజికి అందించారు.

---

### రోడ్డు పక్కన చెత్త..
## ఇట్లాయితే ఎట్లా..!

- పొగ దుర్వాసనతో వాహనదారులకు ఇబ్బందులు
- అధికారులు పట్టించుకోవాలంటున్న వాహనదారులు



**అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెత్త డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి కాలుష్యం చేసి పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా చూడాలని అధికారులకు తెలుపుతున్న కొంత మంది మండలస్థాయి అధికారులు, సిబ్బంది ఆచరణ లోకి తేవడంలేదు. ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్‌తోపాటు తగిన సిబ్బంది ఉండేలా తగిన చర్యలు చేపట్టింది. కాని ఇక్కడే ఉండే అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్య కార్మికులకు సరైన సమయంలో వేతనాలు చెల్లించక పోవడంతో వారు చేసేంది డ్యూటీ చేయించుకుందే పని అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు.**

**ఆలూరు రూరల్, నవంబర్17, ప్రభాతవార్త:** ప్రధానంగా ఆలూరు బస్టాండ్‌లో ఉన్నటువంటి కూరగాయల షాపులు, హోటళ్ల మరియు పండ్ల షాపుల వారు చెత్తాచెదారం రోడ్డు పక్కన వేయడంతో పందులు, ఆవులు, కుక్కలు వాటిని చేరిపేస్తుండడంతో దాని ద్వారా దుర్వాసన వస్తుండడంతో అటు స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ఇటు ఎడ్లబండ్ల పై పనులకు వెళ్లే రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే కాకుండా పాదచారులు కూడా వాటి నుండి వచ్చే దుర్వాసనతో రోగాల బారినపడే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదికాక పక్కనే ఉన్నటువంటి బస్టాండ్‌లోని చెత్తంతా తీసుకునిపోయి పంచాయతీ సిబ్బంది కొంత మంది చెరువులో కాలుస్తుండడంతో ఆ పొగంతా వాహనాల మీద వెళ్లే వారి కళ్లల్లోకి వెలుతుండడంతో పలుమార్లు ప్రమాదాలకు గురయ్యామని ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతీ సెక్రటరీకి విన్నవించినా కూడా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆ చెత్తను తీసుకునివెళ్లి డంపింగ్‌యార్డులో డంప్‌చేసి తడి, పొడి చెత్తను వేరుచేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

---

## రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**- భవిష్యత్తులో ఆర్యవైశ్యులకు ఏ కష్టవచ్చినా వారికి అండగా ఉంటా**

**- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**








**నంద్యాల, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాలలో బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో నిర్వహించిన 10వ వార్షిక కార్తీక మాస వనభోజ కార్యక్రమంలో పాల్గొన్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, వ్యసాయ మార్కెటింగ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు గంగిశెట్టి రాజేశ్వర్‌రావులు పాల్గొన ్న కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ ్టంలోనే ఆర్యవైశ్యులకు నామినెటేడ్ పదువుల్లో, రాష్ట్ర పదవుల్లో మంచి స్థానాన్ని కల్పించి వారి అభివృద్ధికి సహాయపడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. భవిష్యత్తులో కూడ ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా వారి వెంట నేనుంటానని మంత్రి ఫరూక్ హామి ఇచ్చారు. వారి అభివృద్ధికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి కొసెట్టి చంద్రమౌళి, కశెటి ్ట కృష్ణమూర్తి, బింగుమళ్ళ సుబ్బలక్ష్మయ్య, సుబ ్బరామయ్య, రామసుబ ్బయ్య, నవీన్, శ్రీకాంత్, నారాయణ, శ్రీనివాసులు, కృష్ణ, కంభం శ్రీనివాసులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

---

## చెరువును మినీ ట్యాంక్ బండ్‌లా అభివృద్ధిచేస్తాం.. మంత్రి ఎన్ఎండి ఫరూక్

**: ముగిసిన కనోయింగ్ అండ్ కయాకింగ్ రాష్ట్రస్థాయి పోటీలు**



**నంద్యాల, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల చెరువును మినీ ట్యాంక్ బండ్‌లా అభివృద్ధి చేసి వాటర్ సో ్పర్ట్స్ ఉండేలా టూరిజం, క్రీడాశాఖ మంత్రులతో మాట్లాడి తగు ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. నంద్యాల జిల్లా కనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అసోసియేషన్ సహకారంతో నందా ్యల చిన్న చెరువు నందు రెండు రోజులు జరిగిన రాష్ట్రస్థాయి కనోయింగ్ అండ్ కయాకింగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇటువంటి పోటీలను నంద్యాలలో ఏర్పాటు చేసిన కనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బలరామ్ నాయుడు, జిల్లా కనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. నంద్యాలలో గుర్తింపు పొందిన పోటీలను ప్రొత్సహిస్తున్న సభ్యులకు అభినందనలు తెలిపారు. కళారాధన అధ్యక్షులు డా. రవికృష్ణ మాట్లాడుతూ క్రీడలను ప్రొత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రసిడెంట్ మోహమ్మద్ రఫీ, అర్గనైజింగ్ సెక్రెటరీ అపర్ణలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల నుండి సుమారు 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి మంత్రి ఫరూక్ బహుమతులను ప్రధానం చేశారు.

---

## విద్యుత్‌షాక్‌తో.. ఇద్దరు వ్యక్తులు మృతి

**నంద్యాల, నవ ంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**



మహానంది పరిసర ప్రాంతాల్లో కృష్ణానది–అతిపురముపొలాల మద్యలో ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు అదివారము సాయంత్ర అతిపురము .పొలాల్లోకి అరటి గెలలను తీసుకుని వెళ్ల డానాకి మినీ లారీలో రాజు మరో వ్యక్తి వెళ్ల ్లడము జరిగింది. అయితే వారు లారీలో లోడు వేసకుని వెళ్లుతుండగా పొలాల్లో ఉన్న విద్యైత్ మెయిన్ తీగలకు అటరి గెలలకు తగులడముతో విద్యుత్ సరఫరా కావడమరుతో విద్యుత్ షాక్ కొట్టింది దీనితో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మహానంది పోలీసులు విద్యుత్ అదికారులు కలిసి సంఘటనా స్తలానికి చేరుకుని ఫటనకు కారణాలను సేకరిస్తున్నారు.

---

## కృష్ణానందిలో జడ్జి దంపతులు ప్రత్యేక పూజలు

**బండిఆత్మకూరు, నవంబర్ 17, ప్రభాతవార్తః**



మండలంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన కృష్ణానంది క్షేత్రంలో కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు దంపతులు కబర్ది గాయత్రి దంపతులు సా ్వమివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి మనోహర్ శర్మ, చైర్మన్ పల్లె తిరుపంరెడ్డి, సోమశెఖర్‌రెడ్డి, అదిలక్ష్మిరెడ్డి జడ్జి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కృష్ణానందీశ్వరునికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. జడ్జి దంపతులకు ఆలయ అధికారులు సన్మానించారు. నవనందుల్లో నాల్గోనంది అయిన శ్రీశివనందీశ్వరస్వామిని జడ్జి దంపతులు దర్శించుకున్నారు.

## మినుము పంట సాగు.. తెగుళ్లతో రైతులు కుదేళ్లు...!

(మొదటి పేజీ తరువాయి ) :



సాగు చేసిన రైతనలకు పొలం పిలుస్తుంది. కార్యక్రమాలు చేపడుతూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఆత్మకూరు మండల పరిధిలో ఇప్పటి వరకు 1200ల హెక్టారులలో మినుము పంట సాగు చేయడం జరిగిందని వివరించారు. తెగుళ్ల నివారణపై వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు తప్పని సరిగ్గా రైతులుపాటించాలని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విస్తీర్ణ అధికారుల దగ్గరకు వెళ్లి పంటపై ఉన్న తెగుళ్ల వివరాలను తెలిజేయాలని రైతులకు తెలిపారు. రైతులు తెగుళ్ల మినుము పంటకు ఉన్నాయనే విషయాని దృష్టిలో ఉంచుకోని నేరుగా ఎరువుల దుఖాణాల దగ్గరకు వెళ్లి ఇష్టానుసారంగా ఎరువులు వేస్తే పంట దిగుబడి అనుకునంత రితిలో రాదని అన్నారు. రైతులకు నష్టపోకుండా అన్ని విదాలుగా మినుముపంట సాగుపై వ్యవసాయశాఖ అధికారులు సహకరిస్తామని మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి ఆదివారం ప్రత్యేకించి మాట్లాడారు.

## ఎల్లార్తి మాజీ సర్పంచ్ మృతి



**హోళగుంద, నవంబర్17, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామ మాజీ సర్పంచ్ మాల వైకుంఠం(68) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాల వైకుంఠం భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బాగచదవి ఉన్నతస్థాయికి చేరుకొని సేవ చేయాలి



**ఆళ్లగడ్డ, నవంబర్ 17, ప్రభాతవార్తః**
ఎంబిబిఎస్‌లో బాగ చదివి ఉన్నతస్థాయికి చేరుకొని పేదవారికి వైద్యసేవలు అందించాలని ప్రభుత్వ ఖాజీ, ముస్లీం మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాధిక్ అపుస్మ ఆళ్లగడ్డ తాలూక అధ్యక్షులు అమీర్ బాష, కౌన్సిల్ ఉశేన్ బాష, ప్రధానోపాధ్యాయులు సలావుద్దిన్‌లు అన్నారు. సీనియర్ పాత్రికేయులు ముల్లా నిజాముద్దిన్ కుమారుడు ముల్లా అబ్దుల్ కరీమ్ నీట్ ఎంట్రెన్స్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జాయిన్ అవడం జరిగింది. ఈసందర్భంగా పట్టణంలోని ఈద్గా మసీదు అవరణలో ఆదివారం అబ్దుల్ కరీమ్‌కు సన్మాన అభినందన కార్యక్రమం నిర్వహించారు. అబ్దుల్ కరీమ్, నిజాముద్దిన్‌లకు శాలువ కప్పి పూలమాలతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్‌యొక్క విలువ రోగిని కాపాడడంలో సమాజంలో అత్యంత ఉన్నతమైందన్నారు. ముస్లీం విద్యార్థులు చదువుల్లో భాగ రాణించి ఉత్తమ పౌరులుగా సమాజానికి మంచిపేరు తీసుకురావాలని వారు తెలిపారు. అనంతరం అబ్దుల్ కరీమ్ మాట్లాడుతూ దైవానుగ్రహం తల్లిదండ్రుల మద్దతుతో తాను ఈ స్థాయికి చేరుకున్నానని డాక్టర్ కావాలన్న లక్ష్యం పేదవారికి సహాయపడాలన్న ఆశయం ఈవిజయానికి మార్గం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మహాబూబ్ బాష, అల్లా బకాష్, అవాజ్ కమిటీ సభ్యులు ఇస్మాయిల్ బేగ్, పసివుల్లా ఖాద్రీ, మసివుల్లా నొస్సం పోస్టుమార్టర్ జాకీర్ ఉశేన్, పోస్టుమెన్ అమీరుల్లా బేగ్, ఇమామ్ ఉశేన్, అక్రమ్ ఉశేన్, రహమతుల్లా బేగ్, మహమ్మద్ యాసిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ రీడింగ్ రూంలో సర్వసభ్య సమావేశం..

**పత్తికొండ, నవంబరు 17, ప్రభాతవార్త**
పట్టణంలోని పబ్లిక్ రీడింగ్ రూంలో ఆదివారం ఉదయం 11.30గంటలకు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పబ్లిక్ రీడింగ్ రూం కమిటీ సభ్యుల సమక్షంలో ఒక తీర్మాణం జరిగిందని పబ్లిక్ రూం వైస్ ప్రెసిడెంట్ బి ప్రతాప్ తెలిపారు. ఈ తీర్మాణంలో 2025 ఫిబ్రవరిలో సభ్యత్వ నమోదు ఉంటుందని మార్చి నెలాఖరులో పబ్లిక్ రీడింగ్ రూంకు ఎన్నికలు జరగాలని కమిటీ సభ్యులు తీర్మాణం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మను కలిసిన డైరెక్టర్ మంజునాథ్



**దేవనకొండ, నవంబరు 17, ప్రభాతవార్త**
వాల్మీకి బోయ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులను జనసేన నుండి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన మంజునాథ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. అలాగే పలువురు వాల్మీకి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని వాల్మీకులందరికి న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా వాల్మీకులను ఎస్‌టిలో చేర్చేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## వేదావతి నిర్మాణ సాధనకై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

**ఆలూరు రూరల్, నవంబర్17, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాలకులు మారినా ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుందని సీపీఎం నాయకులు కె.పి.నారాయణస్వామి, మండల కార్యదర్శి షాకీర్ అన్నారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగు నీరు అందించేందుకు 8ఎంటీసీలతో వేదావతి ప్రాజెక్టును నిర్మిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, పాదయాత్రలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళితే గత వైసీపీ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు చేపట్టినా అర్థంతరంగా నిధులులేక నిర్మాణ పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్‌లో వేదావతి, నగరడోణ రిజర్వాయర్లకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కావునా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు కలిసి రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజలను ఆదుకునేందుకు నేడు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్ట రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కృష్ణ, ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



**నందికొట్కూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:**
నందికొట్కూరు మున్సిపాల్టిఓ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని ఏపి రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని కోటవీధిలో బిగించిన స్మాటర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల కంటే ము oదు వైకాపా ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగియడానికి సిద్దంగా ఉన్న సమయంలో వాటిని అడ్డుకుంటామనిఇ అవసరమైతే తగులబెడుతామని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అన్నారని, తాను అధికారంలోకి వచ్చిన అయిదు నెలలోనే స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్దంగా ఉందని దాదాపు రూ.672 కోట్లు దీనికి అదనంగా 12 వేల కోట్లు మొత్తం 18 వేల కోట్లు ప్రజలపై భారం మోపడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామిలో భాగంగా స్మార్ట మీటర్లను రద్దు చేయాలని లేని పక్షంలో వామపక్ష రైతు సంఘాలతో రాష్ట్ర వ్యాప్తంగా మరో విధ్యుత్ పోరాటం మొదలు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కెసి తిమ్మారెడ్డి 107వ జయంతి వేడుకలు

- గ్రామ ప్రదాతకు జేజేలు



**హోళగుంద, నవంబర్17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇంగల్‌దహాల్ గ్రామంలో కె.సి.తిమ్మారెడ్డి జయంతి వేడుకలు కెసి తిమ్మారెడ్డి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మల్లికార్జున, యూత్ సభ్యులు మాట్లాడుతూ ఇంగల్‌దహాల్ గ్రామంలో స్వర్గీయులు దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్, శ్రీశైల దేవస్థాన ఆలయ కమిటీ మాజీ చైర్మన్, గ్రామ ప్రదాత కె.సి.తిమ్మారెడ్డి జయంతి వేడుకలను ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులరి ్పంచామన్నారు. గ్రామానికి అనేక విధాలుగా సేవలు అందించిన వ్యక్తి, గ్రామంలో విద్య, రవాణా, పోస్టు, టెలిఫోన్ వంటి వాటిని ఆనాటికే గ్రామానికి తేవడం మనం చేసుకున్న అదృష్టమన్నారు. 1961వ సంవత్సరంలో గ్రామానికి ప్రభుత ్వ ఉన్నత పాఠశాల, బాలుర వసతి గృహాన్ని తీసుకురావడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. ఆనాడు ఆయన సాధించిన వాటిని మనమందరం కాపాడుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ ్యులు పాండు, చంద్రశేఖర్, రాజు, దస్తగిరి, ఏఐఎస్‌ఎఫ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

**హోళగుంద, నవంబర్17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన హోళగుందలోని శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయంలో 18వ తేది నుండి కార్తీక దీపోత్స వ కార ్యక్రమాలు ఉంటాయని శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త హెచ్.రాజపంపాన గౌడ్, శ్రీ సిద్దేశ ్వరస్వామి సేవా కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో కార్తీక దీపోత ్సవ కార్యక్రమంలో 18వ తేది సాయంత్రం 6గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆజాత శంభులింగ శివాచార్యుల వారు ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కీ.శే బీసీ గుర్రెడ్డి బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం నవ వధువులకు పెళ్లికానుకల వితరణ



- కులమతాలకు అతీతంగా పెళ్లికానుకల పంపిణీ
- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, నవంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నవ వధువుల వివాహం కోసం ఉచితంగా పెళ్లికానుకల పంపిణీ చేస్తున్నట్లు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తాజాగా ఆదివారం అవుకు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన కీ.శే.అంగిరేకుల వెంకటలక్ష్మమ్మ, పెద్ద నాగయ ్య దంపతుల కుమార్తె వివాహానికి పెళ్లికానుకను బీసీ రాజారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివాహం చేసుకోబోయే నూతన వధువులకు మాత్రమే ఉచితంగా పెళ్లి కానుకలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పెళ్లి కానుకలో పెళ్లి కుమార్తెకు చీర, పెండ్లి కుమారుడికి ప్రముఖ సియరామ్ కంపెనీ షర్ట్ , పా ్యంట్ ఉంటాయన్నారు. ఈ పెళ్లి కానుక కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. 2022లో పెళ్లికానుకల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నేటి వరకు మొత్తం 1115మందికి పెళ్లి కానుకలను పంపిణీ చేశామన్నారు. ఈ పెళ్లికానుక కొరకు వధువు తరుపున పెళ్లికార్డు తీసుకుని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్లికానుక అందజేస్తామని బీసీ రాజారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వధువు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయానంద ఆస్పత్రిలో ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవం




**నంద్యాల టెక్కె, 17 నవంబరు, ప్రభాతవార్త:**
ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని ఉదయానంద ఆస్పత్రిలో ఆదివారం నవజాత శిశువుల దినోత్సవాన్ని నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ, ఉదయానంద ఆస్పత్రి చిన్న పిల్లల విభాగం ఆధ్వర్యంలో నెలలు నిండకుండా, బరువు తక్కువతో పుట్టిన శిశువులకు వైద్యం అందించి సాధారణంగా ఎదుగుతున్న శిశువులతో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయానంద ఆస్పత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.నయన్‌బాబా, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డా.మధుసూదనరావు, కార్యదర్శి డా.పనిల్‌కుమార్‌లు ప్రసంగించారు. డా.నయన్‌బాబా మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రపంచంలో కోటి 40లక్షల మంది శిశువులు నెలలు నిండకుండా బరువు తక్కువతో జన్మిస్తున్నారని అన్నారు. వారి కోసం ప్రత్యేకమైన వసతులతో కూడిన నియోనేటల్ ఇంటెన్సీ కేర్ యూనిట్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యుల ఆధ్వర్యంలో చికిత్స అందిస్తే సాధారణ పిల్లల మాదిరిగా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు డా.రాజశేఖర్, డా.నాగమణి, డా.రాజశేఖర్‌రెడ్డి, డా.లక్ష్మీసౌజన్య, డా.మణిదీప్, డా.కృష్ణవేణి, ఉదయానంద ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ నేత మృతి

- పార్థివ దేహానికి నివాళులర్పించిన దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు



**హోళగుంద, నవంబర్17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక అయోధ ్యనగర్‌లో సోమిరెడ్డి గత కొంత కాలంగా అనారోగ ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు సోమిరెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే మట్టిఖర్చులకు రూ.10వేలు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే సర ్పంచ్ తనయుడు పంపాపతి, వైసీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, రామకృష్ణ, వెంకటేష్ తదితరులు సోమిరెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## గ్రామీణ ప్రాంతాలలో టిడిపి సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోండి

: ప్రతికుటుంబానికి భీమాతో రూ.5లక్షలు అవకాశం
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో
: మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు
: ప్రజల అభివృద్ధి, సంక్షేమం అమలు చేయడమే ఎన్‌డిఏ కూటమి ఆశయం



**ఆత్మకూరు, నవంబర్17, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి కుటుంబానికి టిడిపి సభ్యత్వ నమోదు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర ్బంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాలలో బూత్ కన్వీనర్లు నేటి నుంచి సభ్యత్వ కార్యక్రమాలు వేగవంతం చేయాలని తెలిపారు. ఏదైన ప్రమాదవశాత్తు మృతి చెందుతుందే ఆ కుటుంబానికి భీమా సౌకర ్యం రూ.5లక్షలు రూపాయాలు వర్తింప చేస్తుందని అన్నారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని వివరించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై గ్రామీణ ప్రాంత నాయకులు, నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. టిడిపి పార్టీ కార్యకర్తల కుటుంబాలకు తప్పని సరిగ్గా సభ్యత్వ నమోదు చేసుకుంటే వాటి ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం నేటి నుంచి గ్రామీణ ప్రాంతాలలో సిద్దాపురం, వెంకటాపురం, సిద్దపల్లి, ముష్టపల్లి, కృష్ణాపురం, నల్లకాల్వ పలు గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం అభివృద్ధితోనే రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వ ఆశయమని కొనియడారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు శ్రీరామ్‌రెడ్డి(చిన్న), లింగస్వామి, కృష్ణ, అలిబాష, దుర్గప్రసాద్, రామ్‌ప్రసాద్‌రెడ్డి గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ అంటే రక్షణ

**నందికొట్కూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్ఐసీ అంటే ఓ నమ్మకమని ఎల్ఐసీ కడప డివిజన్ సేల్స్ మేనేజర్ సాల్మన్ రాజ్ తెలిపారు. ఆదివారం స్తానిక సత్యనారాయణ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పాలసీదారులకు పథకాలను సరికొత్తగా ఆవిష్కరించిందన్నారు. 68 ఏళ్ళ సుధీర్ఘ ప్రయాణంలో పాలసీదరులకు మరింత మెరుగైన సేవలంధించేలా పాలసీలను సరికొత్త ఫీచర్లతో oప్రాఆరంభించిందని వీటిని ప్రజలు ఆదించాలని కోరారు. ఎల్ఐసీ అంటే ప్రజలకు నమ్మకం కలిగేలా ఏజెంట్లు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం క్యూవన్ స్టార్స్ పోటీలోకి అర్హత సాధించిన ఎజెంట్స్ దారులకు వారి ఇంటిదగ్గరకే వెళ్ళి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పాండురంగనాయక్, ఎబియం విశ్వనాథ్, అభివృద్ధి అధికారి తిరుపాల్, సాల్వామిదాస్, రామకృష్ణారెడ్డి, రమణయ్య, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయాలు విజ్ఞానానికి నిలయాలు..!

**– గ్రంధాలయాధికారి కె విజయభాస్కర్**

**ఆలూరు, నవంబరు 17, ప్రభాతవార్త**

గ్రంధాలయాలు విజ్ఞానానికి నిలయాలు అని గ్రంధాలయాధికారి కె విజయభాస్కర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాల్లో బాగంగా కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు కార్యక్రమంలో భాగంగా కవి అన్నె శ్రీనివాసరెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌరాణిక పాత్రధారులు తమ ప్రదర్శనను ప్రదర్శించడం జరిగింది. తదుపరి కవి తన చాతుర్యంతో పాఠకులను శ్రోతలను అలరించడం జరిగింది. అనంతరం కవి అన్నె శ్రీనివాసరెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రంధాలయాలను



వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతిఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని విద్యార్థులు, పాఠకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సభ్యత్వం తీసుకున్నారు. అలాగే నేడు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వారోత్స వాల్లో పాఠకులు, ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రంగన్న, పంచాయతీ సూపర్‌వైజర్ రామాంజనేయులు, వన్నప్ప, రామాంజనేయులు, కాశా భూపేష్, బాలన్న, ఇంచార్జ్ హెచ్ఎం మధుసూదన్‌నాయుడు, పౌరాణిక పాత్రధారులు శీనప్ప, గోపిని రంగన్న, గోపిని ఈరన్న, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆలూరు గ్రంధాలయం నందు కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు కార్యక్రమంలో భాగంగా కవి ఈశ్వరప్పని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్‌మాస్టర్లు వీరస్వామి, అగ్రహారం ఈరన్న, టీచర్ బసవరాజు, యుటిఎఫ్ ఆలూరు మండల అధ్యక్షులు రామూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు

## హిందూ సమ్మేళనాలకు ప్రతి గ్రామం నుండి హిందూ బందువులను, కార్యకర్తలను తరలించాలి



**కర్నూలు విద్య, నవంబర్ 17, ప్రభాతవార్తః** డిసెంబర్ 1న జరిగే మండల హిందూ సమ్మేళనాలకు ప్రతి గ్రామం నుండి హిందూ బంధువులను, కార్యకర్తలను తరలించాలని సురేందర్ కర్నూలు, ఆదోని జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ్ ప్రచారక్ తెలిపారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ సమావేశంలో మాట్లాడుతూ రెవిన్యూ మండలాల్లో కన్వీనర్, కో కన్వీనర్ రవాణా, మీడియా, సోషల్ మీడియా ప్రచార సామాగ్రి ప్రముఖులను నియమించుకొని అయా విభాగాల పనిని కన్వీనర్లు, కో కన్వీనర్లు సమన్వయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ భానుప్రకాష్, రవాణా కన్వీనర్ ఈపూరి నాగరాజు, హనుమంతరెడ్డి, గూడూరు గిరిబాబు, శ్రీదర్, రామకృష్ణ ప్రింట్ మీడియా కన్వీనర్, ఉపేంద్ర కో కన్వీనర్, గోవిందరాజులు, మురళీ, శ్రీరాం యాదవ్, రామాంజనేయులు, చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల సంక్షేమానికి పాటుపడుతా



**కోడుమూరు, నవంబర్ 17, ప్రభాతవార్త ః** వాల్మీకుల సంక్షేమానికి పాటుపడుతానని రాష్ట్ర వాల్మీకి బోయ ఫేడరేషన్ డైరెక్టర్ బోయ మురళీ నాయుడు హామిచ్చారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ స్థాయితో పాటు డైరెక్టర్‌గా తనను నియమించడంపై ఆయన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేగాక గత దశాబ్దకాలం పైబడి బిజెపి పార్టీలో పనిచేస్తూ తాను చేసిన సేవలను గుర్తించిన బిజెపి పార్టీ నాయకత్వానికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకిచ్చిన ఈ బాధ్యతను ఒమ్ముచేయకుండా వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అట్టడుగు జీవితాలను గడిపే వాల్మీకులను అన్ని రంగాలల్లో రానించేందుకు శక్తి వంచనల్లేకుండా శ్రమిస్తానని, కూటమి ప్రభుత్వం వాల్మీకుల సంక్షేమానికి అందించే ఫలాలను అందరికీ అందేలా చూస్తానన్నారు. ఇటు పార్టీకి అంకిత బావంతో పనిచేయడమే గాక వాల్మీకి ప్రజల కష్ట సుఖాలల్లో పాలుపంచుకుంటూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సహాయాపడతానని చెప్పారు.

## విద్యార్థులకు ఇచ్చిన హామిలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

**– ఈనెల 27, 28, 29, 30 తేదిల్లో విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**



**కర్నూలు విద్య, నవంబర్ 17, ప్రభాతవార్తః** ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామిలు కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని సిఆర్ భవన్‌లో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను విడుదల చేసిన అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ నవంబర్ 27, 28, 29, 30 తేదిల్లో విజయనగరంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధనాలపై విద్యార్తిలోకం సమరశీల పోరు సాగించాలని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రటిస్తామని ఈసందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అభి, అశోక్, నగర నాయకులు పండు, సునీల్, అధిల్, భాష తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో పాత్రికేయుల కృషి భేష్...

**– జర్నలిస్టుల సేవలు మరువలేనివి.....**

**– జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి**

**– ఘనంగా అవోపా, వామ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే వేడుకలు**

**ఆదోనిలీగల్, నవంబర్17, ప్రభాతవార్త;** ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాలో పనిచేసే జర్నలిస్టుల సేవలు మరువలేనివని, సమాజసేవలో పాత్రికేయుల(జర్నలిస్టులు) కృషి భేష్ అని అవోపా, వామ్ అధ్యక్షులు డా.వంకదారు శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం జర్నలిస్టు డే సందర్భంగా వేడుకలు నిర్వహించారు. అవోపా, వామ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాత్రికేయులను ఘనంగా శాలువాల, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా అవోపా, వామ్ అధ్యక్షులు డా.వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తారన్నారు. ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులను అవోపా, వామ్ ఆధ్వర్యంలో సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా నిమిషాల్లో వార్తను రూపొందించి ఆన్‌లైన్‌లో పొందు పరుస్తారన్నారు. దినపత్రికల్లో ఉన్న విషయాలను పాఠకులు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఈనాడు, సాక్షి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, సూర్య, ప్రజాశక్తి, వార్త, విశాలాంధ్ర, ఆంధ్రపత్రిక, ఆంధ్ర అక్షర, సువర్ణ పత్రిక తదితర ప్రముఖ దినపత్రికల పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవోపా, వామ్ కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేష్‌బాబు, కిరణ్, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, బుడూరు సంగీత, ప్రతాప్, హిమబిందు, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్‌గుప్తా, సభ్యులు లయన్స్ జిల్లా చైర్మన్ ప్రసాద్‌రావు, వన్నప్పరాజు, మల్లికార్జున్‌గౌడ్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్17, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## నిత్యన్నదాన ప్రసాద వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్17, ప్రభాతవార్త**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు ఆదివారంనాడు విజయవాడ వాస్తవ్యులు డా.వెంకటేష్ సాక్షి అనుదాత రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకులు టి.హిమబిందుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**వెల్దుర్తి, నవంబర్17, ప్రభాతవార్త**

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును దక్కించుకున్న వెల్దుర్తి పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఎం.ఖాజాబేగ్‌ను ఆదివారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ఆ గురువు వద్ద వెల్దుర్తి జడ్పీ బాలుర ఉన్నతపాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. తమ గురువు ఎం.ఖాజాబేగ్‌ను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గురువుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తమకు సంతోషకర విషయమన్నారు. తమలో మార్పు రావాలని తాము మంచిగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని అహర్నిశలు తపి ంచిన తమ గురువు సేవలు గుర్తించి రా ష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవార్డుతో సత్కరించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు మహబూబ్, ఇదుర్, నితిన్, రవితేజ, జిలానిబాష, ఇస్మాయిల్, సుభాకర్; గిరి, ఇమ్మానియాల్, కేశన్న, సుమంత్, శీను, మధు, మోజేష్, కిశోర్, ఎల్లప్ప, సుధీర్, విష్ణు, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి



**వెల్దుర్తి, నవంబర్17, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని గ్రంథాలయాధికారిణి కవితబాయి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్స వాలు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కవుల గురించి విద్యార్థినీలకు సినీనటుడు, లెక్చరర్ దివాన్‌వలి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ మనుషుల్లో దేశభక్తి, దైవభక్తి, మానవత్వం పెంచడంలో కవుల పాత్ర కీలకమైనదన్నారు. వారు రచించిన రచనలు, కవితల వల్ల సమాజంలో ఎందరో వారిని స్ఫూర్తిగా తీసుకొని మారారన్నారు. అనంతరం గ్రంథాలయాధికారిణి కవితబాయి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కవులను గుర్తించి సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్, గ్రంథాలయాధికారిణి కవితబాయి, రచయిత, సినీనటుడు, లెక్చరర్ దివాన్‌వలి, మరియమ్మ, బాలికల హైస్కూల్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల గ్రంథాలయంలో కవిసమ్మెళనాలు రచయితలసందేశాలు

**పగిడ్యాల, నవంబరు 17, ప్రభాతవార్త**

పగిడ్యాల గ్రంథాలయంలో 57వజాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా ఆదివారం గ్రంథాలయఅధికారిణి మద్దమ్మ ఆధ్వర్యంలో కవి సమ్మెళనాలు సమినార్లు ,రచయితల సందేశాలు వినిపించారు. కవులు రచించిన కొన్నికవితలు గ్రంథాలయ అధికారిణి చదివి విద్యార్థులకు వినిపించారు. విద్యార్థులచేత కూడ కవితలను చదివించారు. ఆదేవిధంగా రచయితల సందేశాలు మంచి సూక్తులు సుభాషితాలు విద్యార్థుల చేత చదివించారు. ఆటల వల్ల విద్యారులు మానసికంగా ఉల్లాసవంతంగా తయారవుతారనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ తెలిపారు. చవడం నాకిష్టం కార్యక్రమములోభాగంగా విద్యార్థులు క్కిప్పింగ్ రింగ్ ఆటచెస్ మొదలైన అటలు ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆటల పోటీలు

**– గెలుపొందిన విద్యార్థులకు వారోత్స వాల ముగింపు రోజున బహుమతులు**

**– గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి**



**గడివేముల, నవంబర్17, ప్రభాతవార ;** గడివేములశాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా ఆదివారం గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ



వారోత్స వాల్లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**దేవనకొండ, నవంబరు 17, ప్రభాతవార్త**



ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా కాషాయికరణ చేసే పద్ధతులను అవలంభిస్తుందన్నారు. జాతీయ నూతన విద్యావిధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడ్డాయని తక్షణమే జాతీయ నూతన విద్యావిధానం రద్దు చేయాలని తెలిపారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చినటువంటి హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నామని కావున అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

## వెల్దుర్తిలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

**వెల్దుర్తి, నవంబర్17, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని 1,9,15వ వార్డులతో పాటు పలువార్డులలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు వాపోయారు. ఆయా వార్డుల ప్రజలు తాము వాటర్‌మాన్‌లను త్రాగునీరు తమకు గత వారానికి పైగా రావడం లేదని ప్రశ్నించామన్నారు. అయితే వారు మాట్లాడుతూ బ్రహ్మగుండం, తొగర్చేడు పైపులైన్ పగిలి ఉండడంతో మరమ్మత్తులు చేస్తున్నామని త్వరలోనే నీళ్ల వస్తాయని వదులుతామని చెప్పినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**–సమస్యలను పరిష్కరించండి సారూ...**

తమ సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ ఇఓ ప్రస్తుతం సెలవులో ఉన్నారు. ఇంచార్జ్ ఇఓగా మండల ఇఓఆర్డీ రవికిశోర్‌ను నియమించినట్లు ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు. అయితే గ్రామంలోని పలువార్డులలోని ప్రజలు ఇంటిపన్నులు, విద్యుత్ మీటర్ల ధరఖాస్తులు, ఇంటినిర్మాణం అప్రూవల్, జనన, మరణాల ధృవీకరణ పత్రాలకు సంబంధించి గత కొన్నిరోజులుగా తాము గ్రామపంచాయతీకి తిరుగుతున్నామన్నారు. కొన్నివార్డులలో వీధిలైట్లు సైతం వెలగడం లేదని, తమ ఇళ్ల ముందు మురికినీరు ప్రవహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిసు ్తన్నారు. తమ సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఇంచార్జ్ అధికారి వెల్దుర్తి గ్రామపంచాయతీకి వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని తమ గోడును పట్టించుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన కోడుమూరు బిజెపి నాయకులు బి.మురళీ నాయుడు



**: గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు**

**మంత్రాలయం, నవంబర్ 17, ప్రభాతవార్త:** మంత్రాలయంలోని గ్రంథాలయంలో ఆదివారం చిత్రలేఖన ం, డ్రాయింగ్ పోటీలు జరిగాయి. గ్రంథాలయ అధికారిణి వసంతలక్ష్మి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత స్వాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. సాంప్రదాయ పండుగలు, ప్రకృతి అందాలపై ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు.

# అంగన్‌వాడి సెంటర్లకు.. భద్రత కరువు..!

- కేంద్రాలలోకి విషపురుగులు ప్రవాహం
- ఆందోళనలో చిన్నారుల తల్లిదండ్రులు
- కేంద్రాలకు ప్రహారీ గోడలు నిర్మించాలి






**చిప్పగిరి, నవంబరు 17, ప్రభాతవార్త**

చిప్పగిరి మండలంలో అంగన్‌వాడి సెంటర్లకు భద్రత కరువై సెంటర్లలోకి విష పురుగులు ప్రవాహం అధికమైందని, చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీ సెంటర్లను ఆయా గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టారు. అయితే ఆ సెంటర్లకు ప్రహారీ గోడలు లేక విష పురుగులు సెంటర్లలోకి వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు అంగన్‌వాడి సెంటర్లకు పిల్లలను పంపాలంటే విష పురుగులు ఉంటున్నాయని బెంబేలు ఎత్తుతున్నారు. ఇటీవల చిప్పగిరి మండలం బంటనహాల్ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారికి తేలు కరిచి చిప్పగిరి, గుంతకల్లు, అనంతపురం ఆసుపత్రులలో చికిత్సలు పొందిన సంఘటనలు ఉన్నాయి. ఉన్నతాధికారులు అంగన్‌వాడి భవనాలకు నిర్మాణాలు చేపట్టేందుకు స్థలాలను కలుషిత మురికి ప్రాంతాలు నిల్వ ఉన్న చోట స్థలాలను కేటాయించడంతో ఆ భవనాలను కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేపట్టారు. అయితే అక్కడ చిన్న పిల్లలకు విద్యాబోధన నేర్పేటప్పుడు ఎక్కువగా విష పురుగుల ప్రభావం కనిపిస్తుందని మండలంలో కొందరు టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి అంగన్‌వాడి కేంద్రాలకు ప్రహారీ గోడలను నిర్మాణాలు చేపట్టి, పసిపిల్లల భద్రతకు కృషి చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**ప్రహారీ గోడలతో ప్రమాదాలు దూరం : సూపర్‌వైజర్ ప్రసన్న**

అంగన్‌వాడీ భవనాలకు విష పురుగుల బారి నుండి రక్షణ కల్పించాలంటే కేంద్రాలకు ప్రహారీ గోడలు చాలా అవసరమని, ప్రహారీ గోడల నిర్మాణంతో ప్రమాదాలు దరికి చేరవు, విష పురుగులు రావు అని సూపర్‌వైజర్ ప్రసన్న పేర్కొన్నారు.

**విషపురుగుల దాటికి భయం వేస్తుంది : హరిత, టీచర్, చిప్పగిరి**

అనునిత్యం సెంటర్ ముందుకు విషపురుగుల తాకిడి ఎక్కువైంది. చిన్నపిల్లలు ఉంటారు. ప్రహారీ గోడ లేనందువల్ల లోపలి వరకు విషపురుగులు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రహారీ గోడ నిర్మిస్తే ప్రమాదం ఉండదు.

# ప్రత్యేక అలంకరణలో కోర్టుగుడిలోని అయ్యప్ప..!

- అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక అలకంరణ చేయడం అదృష్టం
- గురుస్వామి బిచ్చలి మోహన్‌స్వామి





**ఆదోని అర్బన్, నవంబరు 17, ప్రభాతవార్త**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దీక్షలు కార్తీకమాసం కావడంతో అయ్యప్ప భక్తులు మాలలు ధరించి అయ్యప్ప మీద వారికి ఉన్న భక్తిని చాటుకుంటూ కఠిన దీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదోని పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న కోర్టు గుడిలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం అయ్యప్పస్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి బిచ్చలి మోహన్‌స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష అంటే కఠిన దీక్ష అని ఆ కఠినాన్ని ఇష్టంతో స్వామి మాల ధరించి నిత్యం ఉదయం సూర్యోదయం ముందు సాయంత్రం సూర్యాస్తమయం తరువాత సమయంలో చన్నీటి స్నానం చేసి ఎంతో భక్తిశ్రద్దలతో స్వామి వారిపై నమ్మకముంచి ఒక్కపూట భుజిస్తూ నిత్యం సమీపంలో ఉన్న గుడికి వెళ్లి స్వామి వారిని దర్శిస్తూ భజనలు చేస్తూ కఠిన బ్రహ్మచర్యం పాటిస్తూ భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు తీర్చేదేవుడని ఆయన అన్నారు. అదేవిధంగా చాలామంది దీక్షను తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా మండల కాలం మాల ధరించి స్వామి వారిని పూజించాలని వారు తెలియజేశారు. ఇప్పుడు కొంతమంది ఇది తెలియక 11రోజులు మాల ధరించి ఇరుముడి కట్టుకుని సన్నిధికి వెళుతున్నారని ఇలా చేయడం తప్పు అని ఆయన తెలియజేశారు. కీర్తిశేషులు మా అన్న గతంలో మా గురుస్వామి జగ్గన్న స్వామి చూపించిన మార్గంలోనే ఇప్పటికీ నడుచుకుంటూ ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా తను 43సం॥లుగా అయ్యప్పస్వామి మాల ధరించి శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరిగిందని ఇందుకుగాను గతంలో తనకు శబరిమల అయ్యప్పస్వామి సన్నిధి ట్రస్ట్ ద్వారా 2021లో అయ్యప్ప పురస్కార్ అవార్డు కూడా ఇచ్చారన్నారు. కోర్టు గుడిలో ఆలయం నందు నవంబరు 5వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు స్వామి వారికి అభిషేకం, పూజా కార్యక్రమం సాయంత్రం సమయాన భజన కార్యక్రమం పడిపూజ కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు కూడా జరుగుతుంటాయని కావున ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శివస్వామి, శ్రీనివాసులు స్వామి, కృష్ణ స్వామి, రామస్వామి, భాస్కర్‌స్వామి, జైరామ్ స్వామి, మణిస్వామి, తబల మోహన్ స్వామి, చంద్రమోహన్ స్వామి, ఈరన్న స్వామి, పెద్దఎత్తున స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

## నేడు పిజిఆర్‌యస్ ద్వారా విజ్ఞతులు స్వీకరణ



**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**

ఈ నెల 18వ తేది సోమవారము నంద్యాల పట్టణం కలెక్టరేట్లఓని పిజిఆర్‌యస్‌హాల్లో ప్రజా పిర్యాదుల పరిసా ్కర వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలనుండి విజ్ఞతులు స్వీకిరిచన్నుట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. ప్రజా సమస్యల పరిస్కారానికి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవెన్సు రెడ్రెస్సల సిస్టం(పిజిఅర్‌యస్' ద్వారా చేపట్టన్నుట్లు చెప్పారు. ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరి ంచే పబ్లిర గ్రీవెను ్స రెడ్రెస్సల సిస్టం కార్యక్రమానికి ఈ నెల 18న తేది ఉదయం9.30గంటలకు జిల్లా స్థాయి అదికారులందరుహాజరు కావవాలని అమె చెప్పారు.

## విది నిర్వహణలో అలసత్వం.. 5మంది వైద్య సిబ్బంది సస్పెండ్

**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా డోన్ మండలంలోని కొత్తబురుజు ప్రాదమిక అరోగ్య కేంద్రములో విది నిర్వహణలో తీవ్ర అలసత్వము వహించిన 5మంది వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి అదివారము ఒక ప్రకటలో తెలిపారు. ఈనెల 16 తేదిన డోన్ మండలంల కొత్త బురుజు ప్రాధమిరక అరోగ్యకేంద్రములో విది నార్వహణలో తీవ్ర అతసత్వం వహించిన సిజనీలిమ, ఎఫ్‌యన్‌ఓ మరియు డి.నాగరాజు, తోటిలను సస్పెందు చేసినట్లు కలెక్టరు తెలిపారు,. అలాగే ఎలాంటి సెలవు ముందస్తు అనుమతి ,చెప్పా పెట్టకుండా విదులు బహిస్కరించిన యం. అన్నపూర్ణ,స్టాఫ్‌నర్సు బి.రేఖ, ఫార్మసిస్ట్ గ్రేడ్-2 యం. శంఖరమ్మ సీనియర్ అసిస్టెంట్ మొత్తం 5మంది వైద్య ఉద్యోగులను సస్పెందు చేస్తు ఉత్తర్వులు జారీ చేసినట్టు కలెక్టరు చెప్పారు.

## క్రాస్ రెగ్యులేటర్ నుంచి 6 వేల క్యూసెక్కుల నీరు విడుదల



**పాములపాడు, నవంబర్ 17, ప్రభాతవార్తః**

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా భానకచెర్ల క్రాస్ రెగ్యలేటర్ వద్దకు ఆరు వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి తెలుగుగంగ కాల్వకు 4 వేల క్యూసెక్కులు, జిఎన్ఎస్ఎస్ కాల్వకు 1000 క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్‌ఛానల్ కాల్వకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర ఆదివారం తెలిపారు. ఇలా ఉండగా భానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ కాల్వకు నీటి విడుదల భారీగా తగ్గించారు.

## కెసికాల్వకు 2,200 క్యూసెక్కుల నీటి విడుదల

**పాములపాడు, నవంబర్ 17, ప్రభాతవార్తః** సుంకేసుల జలాశయం నుంచి కర్నూలు కడప కాల్వకు 2200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు కెసి కెనాల్ ఈఈ శ్రీనివాస నాయక్ ఆదివారం తెలిపారు. పాములపాడు మండలంలోని శాంతినిలయం లాకేసుల వద్దకు 1,350 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి నిప్పుల వాగు కాల్వకు 780 క్యూసెక్కులు, పూడిచెర్ల ఉప కాల్వకు 510 క్యూసెక్కులు, ఆలగనూరు ఇన్నెట్‌ఛానల్ కాల్వకు 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసనాయక్ వివరించారు.

## కుర్ణి సంఘం వనభోజన మహోత్సవంలో పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డి




**బనగానపల్లెరూరల్, నవంబర్17, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని శ్రీ నీలకంతేశ్వరస్వామి ఆలయం నందు కుర్ణి దైవాచార సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుర్ణి సంఘం ఆహ్వానం మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రా ష్ట్ర థాయ్‌బాక్సి ంగ్ చైర్‌పర్స న్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే కుర్ణి సంఘం సభ్యులు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన శ్రీ నీలకంతేశ్వరస్వామికి ప్రతే ్యక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అన్ని కులాల వారు కార్తీకమాసాన్ని పురస్కరించుకుని వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వనభోజన కార్యక్రమంలో అందరు ఒక చోట చేరి తమ సమస్యల తెలుపుకోవడం జరుగుతుందన్నారు. కావునా రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో మీ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్ణి సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకుంటే ఎప్పటికైనా భవిష్యత్తు ఉంటుంది-మంత్రి పరూక్



**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**

తెలుగు దేశ పార్టి కార్యకర్తల శ్వేద బిందువు నుండి పుట్టిందని పార్టిని నమ్ముకున్న వారికి ఏ నాడు అన్యాయం జరుగ తేదని దానినీడ ఉన్న వారికి పదువులు వస్తాయని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి పరూక్ అన్నారు. నామినేటెడ్ పదవులో పొందిన కర్నూలు జినీయర్ నాయకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లును అలాగే నంద్యాలకు చెందిన అర్యవేశ్య ప్రముఖుడు నాగేంద్రను మంత్రి ఘనంగా సన్మానించారు. అదివారము నంద్యాల పట్టణంలోని పార్టి కారా ్యలయంలో అయన వారిని శాలువ కప్పి సన్మానించారు. అనంతరము మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి కార్యకర్తల స్వేదబిందువునుండి పట్టిందని చెప్పారుజ. పార్టి నీడను వీడకుండా పార్టిని నమ్ముకుంటే ఏ నాటికైన భవిషత్తు ఉంటుందని చెప్పారు. అందుకు ఉదాహరన సోమిశెట్టి, నాగేంద్రలే అని చెప్పారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**హోళగుంద, నవంబర్17, ప్రభాతవార్త:**

కార్తీకమాసం మూడవ ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిటకిటలాడింది. శ్రీ మాలమల్లేశ్వరస్వామి వారికి అభిషేకం, బండారు అర్చన, బిల్వార్చన, అమ్మవార్లకు కుంకుమార్చన, ఆకుపూజ చేసినట్లు అర్చకులు మహేష్ స్వామి, మల్లయ్యస్వాములు తెలిపారు. చిన్నారులు మెట్టుకు కుంకుమ, బండారు అంటిస్తూ గిరి పైకి ఎక్కి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరుపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## కార్తీక మూడవ సోమవారం రోజున యాగంటికి రావాలని బీసీ రాజారెడ్డికి ఆహ్వానం

- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్న బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, నవంబర్17, ప్రభాతవార్త:**

ఆ పరమ శివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీకమాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని యాగంటిలో కొలువుదీరిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆలయ ఈవో బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆదివారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు బీసీ రాజారెడ్డిని శాలువతో సత్కరించి పూలమాలలతో శ్రీ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర రోడ్లు, భవన్నాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత ్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

## 44వ వార్డులో కమిషనర్ విస్తృత పర్యటన



**కర్నూలు మున్సిపల్, నవంబర్ 17, ప్రభాతవార్తః**

నగరంలోని 44వ వార్డు వెంకటరమణ కాలనీలో నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆదివారం పర్యటించారు. పలు విదుల్లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం, పార్కు స్థలాల అభివృద్ధి పారిశుద్ధ్యం తాగునీటి పైపులైన్ల మరమ్మత్తులు వంటి సమస్యలను పరిశీలించిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు నగరపాలకలో వినతుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, నవంబర్ 17, ప్రభాతవార్తః**

నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. ప్రజలకు తమ కాలనీల్లో ఏమైనా స్థానిక సమస్యలు వుంటే ఆర్జీ అధార్‌కార్డు సంబంధిత వివరాలతో వచ్చి ఫిర్యాదుచేయవచ్చన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి నగర పాలకకు సంబంధించిన అన్నివిభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వీధిలైట్లను రిపేరు చేసిన సర్పంచ్



**కొలిమిగుండ్ల, నవంబర్17, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సర్పంచ్ శివరాముడు ఆదివారం ఏపీ మోడల్ స్కూల్ నుండి రోడ్డు వెంబడి స్తంభాలకు వీధిలైట్లను రిపేరు చేసి వెలిగించారు. అలాగే ఎస్సీ కాలనీలోని బల్బులు వెలగని స్తంభాలకు రిపేరు చేసి వెలిగించారు. ఆదివారం నుండి గ్రామంలో మూడు రోజులపాటు ఎక్కడ వీధిలైట్లు వెలగకపోయినా అక్కడికి వెళ్లి రిపేరు చేసి వెలిగేటట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వెలగని బల్బులను రిపేరు చేస్తున్నట్లు సర్పంచ్ శివరాముడు తెలిపారు.

## ప్రియా సిమెంట్ సున్నపుగనికి బహుమతులు

**ప్యాపిలి నవంబరు17 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని రాచర్ల గ్రామ సమీపంలో ఉన్న రైన్ సిమెంట్స్ లిమిటేడ్ (ప్రియా సిమెంట్) ఆధ్వర్యంలో ఆదివారం సున్నపురాయి భద్రత వారోత్సవాలను నిర్వహించారు. హైదరాబాద్ రిజియన్-3 ముగింపు వేడుకలను విజయవాడలో ఘనంగా నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారని ప్రియా సిమెంట్ కంపెనీ పిఆర్‌వో కోటేశ్వరరావు తెలిపారు. రాచర్ల సున్నపురాయి గనికి సేఫ్ మైన్స్ వర్కింగ్, సేఫ్టి మేనేజ్‌మెంట్ సిస్టం అండ్ ట్రైనింగ్, హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ, ఓవరాల్ కేటగిరిలో ప్రధమ బహుమతి, ఎలక్ట్రికల్ ఇన్సులేషన్, లోడింగ్ అండ్ ట్రాన్స్‌రేషన్‌లో ద్వితీయస్థానంలో బహుమతులు వచ్చినట్లు వివరించారు. ఆర్‌సిఎల్ సిమెంట్స్, ప్రియా సిమెంట్ సంస్థ చీఫ్ జిఎం మల్లికార్జునరెడ్డి, సినియర్ డిజిఎం మైన్స్ నాగతులసి రెడ్డి, సినియర్ మేనేజర్ మైన్స్ శ్రీనివాసరెడ్డి, మురుగన్‌లు బహుమతులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ ఉజ్వల్‌తా, డైరెక్టర్ ఆఫ్ సెఫ్టి మైన్స్ సుప్రియ చక్రవర్తి చేతుల మీదుగా అందుకున్నారని కంపెనీ పిఆర్‌వో కోటేశ్వరరావు తెలిపారు.

